సూర్య తెలుగు దినపత్రిక
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
గురువారం 30 నవంబర్ 2023
పేజీలు 8

# కార్తీక మాస లక్ష దీపోత్సవ

# మహోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు

- జిల్లాకే వన్నె తెచ్చే.. మహాకార్యంలో తరించనున్న భక్తులు
- మనసున్న మారాజు.. తలపెట్టిన యజ్ఞానికి సర్వం సిద్ధం

**కల్చరల్, మేజర్ న్యూస్** దైవకార్యం నిర్వహించాలంటే దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలి.. సమాజ శ్రేయస్సు కోసం.. ప్రజలకు దేవుని దీవెనలు అందించాలన్న సంకల్పంతో.. పవిత్ర మాసం కార్తీక మాసం.. ఈ మాసంలో అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని గత ఎనిమిదేళ్లుగా నిర్వహిస్తున్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ మహాకార్యానికి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లు ఈ ఏడాది కూడా శ్రీకారం చుట్టారు. కన్నుల పండుగగా జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండే కాక ఇతర ప్రాంతాల నుండి సైతం పెద్ద ఎత్తున భక్తులు వచ్చి కార్తీక మాస లక్ష దీపోత్సవం లో పాల్గొని తరించడం ఆనవాయితీగా వస్తోంది. డిసెంబర్ 1వ తేదీ నుండి మూడు రోజులు పాటు జరిగే మహోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్ధవంతంగా పనులు నిర్వహిస్తున్నారు.





## నారంపేట పారిశ్రామిక పార్కుకు 23.4కోట్ల నిధులు



- వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్
- శిలాఫలకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్, ఎంపిపి
- ఎమ్మెల్యే మేకపాటి కృషితో నిధులు

2లో...

## సర్వేపల్లిలో దొంగలు పడ్డారు..బందిపోట్లలా దోచేస్తున్నారు

-కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో యథేచ్ఛగా అక్రమ మైనింగ్ తో వందల కోట్ల విలువైన మైకా బేస్డ్ క్వార్ట్జ్ కొల్లగొట్టేస్తున్నారు

-ఫిర్యాదులొచ్చినా మంత్రి ఒత్తిడితో జిల్లా అధికారులు చేతులెత్తేయడం సిగ్గుచేటు

-మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**పొదలకూరు మేజర్ న్యూస్..** పొదలకూరు మండలం తాటిపర్తి పంచాయతీలోని వరదాపురంలో వైసీపీ నేతలు అక్రమంగా క్వార్జ్ మైనింగ్ చేస్తున్న ప్రాంతాన్ని జనసేన నాయకులతో కలిసి పరిశీలించిన సందర్భంగా మీడియాతో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిజగన్ రెడ్డి రాజ్యంలో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు పట్టపగలు బందిపోటు దొంగల్లా ప్రజల సొత్తు అయిన సహజ వనరులను కొల్లగొట్టేస్తున్నారు క్వార్జ్ కు అనూహ్యంగా మంచి ధర లభించడంతో బరితెగించి దోపిడీకి పాల్పడుతున్నారు పొదలకూరు మండలంలో లభిస్తున్న మైకా బేస్డ్ క్వార్ట్ టన్ను రూ.60 వేలకు పైగా పలుకుతుండటంతో మంత్రి కాకాణి దానిపై కన్నేశాడు వరదాపురంలో 32 ఎకరాల్లో ఉన్న మైన్ లీజు కాలపరిమితి ముగిసిపోయింది. చట్టప్రకారం రెన్యూవల్ చేయాలని మైనింగ్

మిగతా 2లో

# సర్వేపల్లిలో దొంగలు పడ్డారు..బందిపోట్లలా దోచేస్తున్నారు

చేయాలని లీజుదారుడు విద్యాకిరణ్ మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు .ఇంతలోనే కాకాణి గోవర్ధన్ రెడ్డి అండ్ బ్యాచ్ ప్రొక్లెయిన్ తో మైన్ లోకి ప్రవేశించి అక్రమంగా మైనింగ్ మొదలు పెట్టేసింది.బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఆ మిషన్ సీజ్ చేశారు. మంత్రి ఒత్తిడితో వెంటనే వదిలేశారు . ఒక మిషన్ ఆపుతావా అంటూ మరో నాలుగు మిషన్లను మైన్ లోకి దించి వందల కొట్ల విలువైన క్వార్ట్జ్ ను ఎత్తేస్తున్నారు .70 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మైన్ తో ఎలాంటి సంబంధం లేని వారు మైనింగ్ చేస్తుంటే అధికారులు ప్రేక్షకపాత్ర పోషించడం దుర్మార్గం.ప్రజల సొత్తును అధికారులు కాపాడలేకపోవడం సిగ్గుచేటు ఎవడబ్బ సొత్తని వైసీపీ నేతలకు ధారాదత్తం చేస్తున్నారు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం చచ్చిపోయింది. మైనింగ్ చట్టం జగన్ రెడ్డి బూటు కాళ్ల కింద నలిగిపోతోందివిద్యాకిరణ్ స్పందనలో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకుండా కలెక్టర్ చేతులెత్తేశారు ప్రజల సొత్తును కాపాడలేని కలెక్టర్ కు ఐఏఎస్ హోదా ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉంటే ఎస్పీ ఏం చేస్తున్నారు రేపు ప్రజల ఇళ్లపై పడి వైసీపీ నేతలు దోచుకుంటున్నా ఇదేవిధంగా చూస్తూ ఊరుకుంటారా.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రావూరి రాధా కృష్ణమ నాయుడు,జనసేన సర్వేపల్లి నియోజకవర్గ ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, తలచీరు మస్తాన్ బాబు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నరు

# ఉపాధి లో హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత

**వరికుంటపాడు మేజర్ న్యూస్ :** ఉపాధి హామి పథకంలో రైతులకు పెద్దపీట వేస్తూ హార్టికల్చర్ కు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనీ ఉదయగిరి క్లస్టర్ ఎపిడి గాయత్రిదేవి తెలిపారు. బుధవారం స్థానిక ఉపాధి హామి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే గత సంవత్సరానికి సంబందించి ఆడిట్ జరగనున్నదని, కావున సిబ్బంది అందుకు సంబందించి రికార్డులను సంసిద్ధం చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు. అలాగే ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రాబోవు ఆర్థిక సంవత్సరానికి పనులను గుర్తించాలన్నారు. ఈ నూతన పనుల్లో ఎక్కువగా హార్టికల్చర్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ ఆమె తెలిపారు. నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు లో భాగంగా మండలానికి అందులో 134 ఇళ్ళ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయనీ, వాటికి ఉపాధి హామి ద్వారా 90 రోజుల పనిదినాలు కల్పించి, మస్టర్లు వేయలని సిబ్బందికి



సూచించారు. ఈ కార్యక్రమములో క్లస్టర్ టిఎ చెన్నయ్య, టిఎ మూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# దళిత శంఖారావాన్ని జయప్రదం చేయండి - టిడిపి ఎస్సీ సెల్ నేతలు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లోబుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం టిడిపి ఎస్సి సెల్ నేతలతో పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీన నెల్లూరు మినీ బైపాస్ రోడ్ లోని జిపిఆర్ కళ్యాణ మండపం నందు జరుగు "దళిత శంఖారావం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వైసీపీ ప్రభుత్వం దళిత వర్గాల వారిని అనగదొక్కి, అన్యాయం చేసి, న్యాయం చేసినట్లు అబద్ధపు ప్రచారాలు చేస్తుందని, ఎస్సీల ప్రాణాలు తీసే విధంగా వారిని హింసిస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి అనైతిక చర్యలను మనం ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా దళితులను మేల్కొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.రాక్షస ప్రభుత్వంపై పోరాడి టిడిపిని అధికారంలోకి తీసుకురాటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, లేకుంటే దళితులు జీవించే హక్కును కూడా కోల్పోతారని తెలిపారు.అందుకే డిసెంబర్ 1వ తేదీన నెల్లూరు మినీ బైపాస్ రోడ్ లోని జిపిఆర్ కళ్యాణ మండపం నందు జరుగు దళిత శంఖారావం కార్యక్రమానికి కావలి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో దళితులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్లమెంట్ ఎస్సీ సెల్



అధ్యక్షులు కాకి ప్రసాద్, కావలి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, ఉపాధ్యక్షురాలు కొల్లూరు అశ్విని, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి కిరణ్, పార్టీ ముఖ్య నాయకులు సునీల్, మోదేగుంట శ్రీనివాసులు, మారుపూడి గోపి, కత్తి అజయ్, బండ్ల వేణు, జీవి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ను కల్పించండి

### తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున



**వరికుంటపాడు మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి తప్పక ఓటు హక్కు ను కల్పించాలనీ తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున అన్నారు. మంగళ వారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్వో ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున మాట్లాడుతూ నూతన ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొనే వారికి ప్రత్యేక క్యాంపులను నిర్వహించాలనీ సూచించారు. మార్పులు, చేర్పులు ల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఫారం-6,7,8 లకు సంబందించి దరఖాస్తులను నిశితంగా పరిశీలించి, సకాలంలో ఆన్లైన్ లో నమోదు చేయాలనీ బిఎల్వో లకు తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున సూచించారు. ఎ పాటి మల్లికార్జున సూచించారు.

## పేదలకి ఆర్థిక చేయూత నిచ్చిన ఏకైక ప్రభుత్వం

### జగనన్న ప్రభుత్వం- మొయిళ్ల గౌరి

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ,రూరల్ ఇంచార్జ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి సూచనల మేరకు 21 డివిజన్ లో జిల్లా మహిళా అధ్యక్షురాలు ,కార్పొరేటర్ మొయిళ్ల గౌరి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని బుధవారంనిర్వహించారు

గత ప్రభుత్వంలో పథకాల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని నేడు జగనన్న ప్రభుత్వంలో మధ్యవర్తుల బెడద లేకుండా వాలంటీర్లు ఇంటి దగ్గరికి వచ్చి పథకాలు అందిస్తున్నారని గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగున్నరేళ్లలో అర్హులైన నిరుపేద ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. 4.69 లక్షల కోట్లు ఆర్థిక చేయూత నిచ్చిన జగనన్న ప్రభుత్వం అని గౌరీ కొనియాడారు ఇంత మంచి పాలన ఇస్తున్న జగనన్నే మళ్లీ సీఎం కావాలనే పేద ప్రజలు కోరుకుంటున్నారు అని గౌరీ తెలిపారు

ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా వెనుకబడిన కులాలను వెన్నుముక వర్గాలుగా మార్చిన నాయకుడు జగనన్న.గుడి నుండి చట్ట సభల వరకు సామాజిక న్యాయం చేశాడుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాతపాటి పుల్లారెడ్డి ,జె.సి.ఎస్ ఇంచార్జ్ మొయిళ్ల సురేష్ రెడ్డి,వై.సి.పి నాయకులు సచివాలయ కన్వీనర్స్ వెంకటరత్నం,శేఖర్,కృష్ణ మోహన్ రెడ్డి,రాజారెడ్డి,రవి, కృష్ణ,సాయి,బుజ్జన్న,సుధాకర్,గురుస్వామి,ప్రశాంత్,రామ్మోహన్,సుబ్బారెడ్డి గృహసారధులు ,వాలంటీర్స్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నారంపేట పారిశ్రామిక పార్కుకు 23.4కోట్ల నిధులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం నారంపేట వద్ద ఏర్పాటైన పారిశ్రామిక పార్కు (ఎంఎస్ఎంఇ పార్కు) అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేక కృషితో 23.43కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఈమేరకు బుధవారం ఈ నిధులతో చేపట్టే పనులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంబించారు. ఈ పనుల శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఆత్మకూరు మండలాధ్యక్షుడు , జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మిలు ఆవిష్కరించారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మేకపాటి గౌతంరెడ్డి రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,వాణిజ్యశాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో నారంపేట వద్ద పరిశ్రమ విషయం పలువురు గౌతంరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన ప్రత్యేక దృష్టి సారించి నారంపేట వద్ద రైతులకు పరిహారం చెల్లింపజేసి భూసేకరణ పూర్తయ్యాక పారిశ్రామిక పార్కు ఏర్పాటు, ఒక పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి సాధించారు. ఇక్కడ 28కోట్ల రూపాయలతో ఇండస్ట్రియల్ పార్కుపనులకు 2020సెప్టెంబరులో గౌతంరెడ్డి శంఖుస్థాపన గావించారు. గౌతంరెడ్డి 2022 ఫిబ్రవరిలో గుండెపోటుకు గురై హఠాన్మరణం పొందడం తెల్సిందే. అయితే అంతకు ముందే ఆయన ఉండగానే దాదాపు 84 ఎకరాల భూమిని నష్టపరిహారం చెల్లించి సేకరించడం, ఇక్కడ సెంచరీప్లైవుడ్ ఫ్యాక్టరి ఏర్పాటుచేసేలా నిర్ణయించడం జరగ్గా ఈ పరిశ్రమను బద్వేలు ప్రాంతంకు తరలించారు. అయితే గౌతంరెడ్డి హఠాన్మరణంతో ఆయన వారసుడుగా రాజకీయాల్లోకి వచ్చి ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీచేసి అఖంఢ విజయం సాధించిన మేకపాటి విక్రమ్‌రెడ్డి శాసనసభ్యులుగా తన అన్న ఆశయసాధనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. నారంపేట పారిశ్రామిక పార్కులో పరిశ్రమలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చి ఆదిశగా యత్నిస్తున్నారు. ఈలోగా నారంపేట పారిశ్రామిక పార్కును మరింతగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో విక్రమ్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి ప్రత్యేకంగా కృషిచేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి తాజాగా 23.43కోట్ల రూపాయలు నిధులు మంజూరుకావడంతోపాటు ముఖ్యమంత్రి వర్చువల్‌గా బుధవారం పనులను ప్రారంభించగా నెల్లూరులో కలెక్టర్ హరినారాయణన్, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని లక్ష్మిప్రసన్నలు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా కేతా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దివంగత మంత్రి గౌతంరెడ్డి ఆశయసాధనలో భాగంగా ప్రత్యేకంగా ప్రయత్నించి ఈ నిధులు మంజూరు చేయించారన్నారు. చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల స్థాపనకు అనువుగా పారిశ్రామిక పార్కును అభివృద్ధి పరిచేలా ఈనిధులు మంజూరు చేయించారన్నారు. కేంద్రప్రభుత్వం నుండి 10.5కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుండి 12.93కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈనిధులు 7.24కోట్లతో అంతర్గత రహదారులు, 3.57కోట్లతో డ్రైన్లు, 91.55లక్షలతో కల్వర్టులు 6.9కోట్లతో నీటిపారుదలసౌకర్యం, విద్యుత్ తదితర అవసరాలు 4.5కోట్లు, మిగతా అభివృద్ధి పనులకు 30లక్షల రూపాయలవంతున పనులు జరుగనున్నాయని, 18నెలల్లో ఈపనులు పూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, ఇవన్నీ పూర్తయ్యేలోగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రత్యేకంగా కృషిచేసి పరిశ్రమలను ఏర్పాటు చేయిస్తారని, తద్వారా వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## వాకాడు - 2 సచివాలయం వద్ద అభివృద్ధి కార్యక్రమాల బోర్డు ఆవిష్కరణ



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు -2 సచివాలయం పరిధిలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం సచివాలయం వద్ద సంక్షేమ పథకాల వివరాల బోర్డును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాకాడు మండల కన్వీనర్ ఎన్ రంజన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాకాడు గ్రామ సర్పంచ్ బండి సుబ్బరత్నమ్మ,ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి వాకాడు మండల జెడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వాకాటి నాగభూషణమ్మ,నాయకులు వాకాటి రవి,రాయపు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 32వ సారి శబరి యాత్రకు...... డాక్టర్ జి వి బి మురళీకృష్ణ పయనం.



**ముత్తుకూరు నవంబర్ 29 (మేజర్ న్యూస్)** ప్రముఖ జ్యోతిష్య శిరోమణి డాక్టర్ జి వి బి మురళీకృష్ణ 32వసారి శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. బుధవారం మండల కేంద్రం బ్రాహ్మణ వీధి మహాలక్ష్మి ఆలయం నందు ఇరుముడి మహెూత్సవాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఇరుముడి కట్టుకొని శిరస్సుపై పెట్టుకుని స్వామియే శరణమయ్యప్ప స్వామియే శరణమయ్యప్ప అంటూ శబరి యాత్ర చేశారు. ఆయనతోపాటు మరి కొంతమంది స్వాములు సిహెచ్ వి కృష్ణారెడ్డి, చందా వెంకటస్వామి కూడా శబరి యాత్రకు వెళ్ళడం జరిగింది. బంధువులు స్నేహితులు గ్రామస్తులు దగ్గరుండి అయ్యప్ప స్వాములను సాగనంపినారు

## చేసింది చెప్పండి చాలు... వచ్చేది వైకాపా ప్రభుత్వమే.

### మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో వైకాపా నాయకులు.



**ముత్తుకూరు నవంబర్ 29 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ గురించి ఇంటింటికి వెళ్లి చెప్పండి చాలు వచ్చేది వైకాపా ప్రభుత్వమే అని మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం నారికేళ్ళపల్లి గ్రామ సచివాలయం ఆవరణ నందు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ అత్తిపాటి కృష్ణవేణి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. మండల ఎంపీపీ గండవరం సుగుణ, ఎంపిటిసి సభ్యురాలు మూగకీర్తి , గ్రామ సచివాలయం కన్వీనర్లు పాముల శ్రీనివాసులు, వెంకటరమణయ్య, రెండు గ్రామాల ఉపసర్పంచ్లు, ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్ , పంచాయతీ కార్యదర్శియస్దాని భాష , వైసిపి నాయకులు అత్తిపాటి భాస్కర్,సన్నారెడ్డి దయాకర్ రెడ్డి , అధికారులు, సిబ్బంది, హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రెండు పంచాయతీల పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ,పరోక్ష ప్రయోజనాల ద్వారా సుమారు 29 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని తెలియజేస్తూ చార్ట్ ను ఆవిష్కరించారు. అదేవిధంగా మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధువును ఆశీర్వదించిన కాకర్ల



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు,ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు కాకర్ల సురేష్ కలిగిరి మండలం గంగిరెడ్డిపాలెం గ్రామంలో కురుకుంట్ల రత్తయ్య – తిరుపతమ్మ ల కుమార్తె కురుకుంట్ల సంధ్య వివాహం సందర్భంగా కాకర్ల ట్రస్ట్ అధినేత శ్రీ కాకర్ల సురేష్ విచ్చేసి నూతన వధువును ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో శ్రీ కాకర్ల సురేష్ వెంట మల్లినేని పవన్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కేసులు పెట్టినా ప్రజా ఉద్యమం జనసేనని ఆపలేరు

**నెల్లూరు మేజర్ న్యూస్** గిరిజనుడి పొట్ట కొట్టొద్దయ్యా అంటే కేసులుఇసుక అక్రమ దోపిడీ ని ప్రశ్నిస్తే కేసులు అన్నదాత కు గిట్టుబాటు ధర ఇమ్మంటే కేసులు రోడ్లేయండి అంటే కేసులు మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో జరుగుతున్న ప్రక్షాళన నిలవరింపజాలరు గిరిజనుడి మద్దతుగా నిలిస్తే గిరిజన నాయకుల పై జనసేన నాయకులపై కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ నిర్వహించిన ప్రెస్ మీట్ లో గిరిజన నాయకులతో కలిసి జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ గత నెల రోజులుగా రూరల్ లో టిడ్కో స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయి ఎమ్మార్వో సంతకాలు ఫోర్జరీ చేస్తున్నారు రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి ప్రభుత్వ స్థలాలకి వేకెడ్ ల్యాండ్ పన్నులు వేసి వైసిపి పెత్తందారులు ఖబ్జా చేస్తున్నారంటే వాటికి కేసులు నమోదు కావు అవి అన్యాయాలుగా కనబడటం లేదు మన వైసిపి నాయకులకు పోలీస్ సోదరులారా మీకు కూడా ఎంతో కష్టంగా ఉఅంది సెలవు లేవు అలవెన్సులు లేవు జీతాల్లో కోతలు పెట్టే వాతలు మీకు తెలుసు ఏం చేస్తాం మీకు కూడా ఒత్తిడి ఉన్నట్టుంది గిరిజనుడికి జరిగిన అన్యానికి మద్దతుగా నిలిస్తే కేసులు పెట్టారు బుకాయింపుగా మరో గిరిజనుడికి ఉద్యోగం ఇచ్చాం అంటున్నారు 9 సంవత్సరాల కష్టపడ్డ ఉన్న ఫలానా ఉద్యోగం నుంచి తీసేస్తే ఆ బాధ ఎట్లా ఉంటుందో మీరు కూడా ఆలోచించాలి గత ప్రభుత్వాలతో పోలిస్తే ఇన్ని కేసులు ప్రతిపక్షాల మీద పెట్టిన పార్టీ ఒకే ఒక్క పార్టీ వైసిపి పార్టీగా నిలిచిపోతుంది మన



హక్కుల కోసం పోరాడుతుంటే మూడు గంటలు ఎంతో సమన్వయంతో నిరసన వ్యక్తపరిస్తే మా మీద కేసులు పెట్టడం సబబు కాదు గిరిజన సోదర సంఘాలు చెప్పినట్లు దీనిని ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాం గిరిజన సోదరీమణులకు జరిగిన అవమానాన్ని వారి దృష్టికి తీసుకువచ్చి న్యాయం కోసం పోరాడుతాం గిరిజన సోదరునికి ఉద్యోగం వచ్చేవరకు కూడా ఈ పోరాటాలు ఆపేది లేదని మరొకసారి విన్నవిస్తున్నాం ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్ బొబ్బేపల్లి సురేష్ గిరిజన నాయకులు పెంచలయ్య ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు లోని పాపిరెడ్డి నగర్ నందు గల శ్రీ వేద గాయత్రి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న వేద గాయత్రి అయ్యప్ప స్వామి ఆలయంలో వింజమూరు నివాసులైన మద్దూరు బాలకృష్ణారెడ్డి అనిల్ కుమార్ దంపతులు కుమారుడు జై చందు రెడ్డి కుమార్తె శాలిని ల ఉభయ దాతలుగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అయ్యప్ప మాలదారులకు గోవింద మాలదారులకు ఇతర మాలదారులకు అన్నదాన కార్యక్రమాన్ని జరిపించడం ఆనవాయితీగా వస్తుందన్నారు ఉడుతాభక్తిగా పదిమందికి భోజనం పెట్టడం తృప్తిగా ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మద్దూరు చిన్నికృష్ణారెడ్డి మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మద్దూరు రాజగోపాల్ రెడ్డి రేవునూరి శ్రీనివాసులు రెడ్డి పల్లాల కొండారెడ్డి వనిపెంట వెంకటసుబ్బారెడ్డి దాది బత్తిన గురవారెడ్డి బయ్యపురెడ్డి విజయ్ కృష్ణారెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు



# విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు శ్రీ ఎన్వి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జిల్లెల్ల విజయకుమార్ జి సాయి మరియు వారి మిత్ర బృందం బుధవారం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య చేతుల మీదుగా నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు కష్టపడి చదవాలని తెలిపారు అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ చూపేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో సలాం మహేంద్ర తదితరులు ఉన్నారు



## పేదల కోరకు జగనన్న మళ్లీ రావాలి: ఎంపీపీ తూమాటి.



**చేజర్ల, మేజర్ న్యూస్:**రాష్ట్రంలోని పేద ప్రజల బాగు కోరకు మళ్లీ జగన్ననే రావాలని చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఏటూరు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో సంక్షేమ డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రజలంతా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తేలిపారు. ఈ కార్యక్రమంలో ఉగ్గుముడి రఘురాంరెడ్డి, దయాకర్ రెడ్డి, సర్పంచ్ నాగభూషణమ్మ, వైయస్ఆర్సిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ యస్ కె కరిముల్లా,ఇఒపిఆర్డి రామయ్య, సచివాలయం కన్వీనర్ సుజాతమ్మ, వాలంటీర్లు, గృహ సారుదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయము

ఆర్.ఓ.సి.నం:182/2023/నుడా తేది: 29.11.2023

ప్రకటన

నెల్లూరు నగరపాలకసంస్థ పరిధి లోని ఈ దిగువ తెలిపిన హద్దులలో Sy.No.152-1B,158-2, విస్తీర్ణం 3237.45 Sq.mts సాక్షి ఆఫీస్, కొండాయపాలెం, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధి లోని ఆమోదిత మాస్టర్ ప్లాన్, జి.ఓ.యం.యస్.నెం.11 యం.ఏ & యు.డీ, తేది 07-01-2011 ప్రకారం ప్రతిపాదిత 60 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు తొలగింపు చేయుటకు ముసాయిదా నోటీస్ జారీ చేయుటకు ప్రభుత్వము వారు సూచనలు జారీ చేసియున్నారు. దీనికి సంబంధించిన జి.టి.పి/యం.యం.పి మ్యాపు నెం.02/2023/NUDA లను, నెల్లూరు నగరపాలక సంస్థ / నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయము నందు పరిశీలిన కొరకు లభ్యముగా గలదని, ప్రతిపాదిత 60 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు తొలగింపు చేయుట పై ఏ విధమైన అభ్యంతరాలు/ సూచనలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 దినముల లోపున నెల్లూరు నగరపాలక సంస్థ / నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయం / మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్, ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియెట్, వెలగపూడి వారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది.

హద్దులు

ఉత్తరం : వేమిరెడ్డి స్వరూప్ రెడ్డి యేక్క భూమి & వేణుగోపాల స్వామి గుడి యొక్క భూమి.
తూర్పు : పి.మాధవయ్య గారి భూమి,
దక్షిణం : కే.వెంకటయ్య ఉరఫ్ పాపయ్య యొక్క భూమి.
పడమర : 200'0" వెడల్పు NH - 16 రోడ్.

సం/- టి.బాపిరెడ్డి, వైస్ చైర్మన్,
నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ, నెల్లూరు.

## .ప్రమాదరహిత సమాజం అందరి లక్ష్యం కావాలి -రోడ్డు నియమావళిని పాటించాలి -ఎంవిఐ రాములు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రహదారి భద్రత సమిష్టి బాధ్యతగా భావించాలని, ప్రమాదరహిత సమాజం అందరి లక్ష్యం కావాలని, ట్రాఫిక్ నియమాలను అందరూ తప్పక పాటించాలని ఆత్మకూరు మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. స్వచ్ఛతపక్వాడ్ 2023 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన స్థానిక ప్రభుత్వ జూనియర్‌కాలేజిలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఎంవిఐ రాములు మాట్లాడుతూ ప్రతిఏటా జనవరిలో రహదారి భద్రతావారోత్సవాలు నిర్వహించడం తెల్సిందేనని, ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రస్తుతం స్వచ్ఛతపక్వాడ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలు పెరుగుతుండడంతో ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడంతోపాటు ప్రత్యేకసదస్సులు నిర్వహిస్తూ అందరికీ అవగాహన కల్పిస్తున్నారన్నారు. వాహనాలు నడిపేవారు తగు జాగ్రత్తలు, రోడ్డు నిబంధనలు పాటించితే చాలావరకు ప్రమాదాలు నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. . మానసికప్రశాంతతతో వాహనాలను నడపాలని, మద్యం సేవించి నడపరాదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నడపరాదని, మద్యంసేవించి వాహనాలు నడుపరాదని, రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని, మితిమీరిన వేగం తగదని, ఓవర్‌లోడింగ్ కూడా ప్రమాదకరమేనని ఆయన పేర్కొంటూ అందరూ ఈ సూచనలు పాటించాలని, స్వచ్ఛతపక్వాడ్ స్ఫూర్తితో ప్రమాదాలను నివారించేందుకు తమవంతుగా కృషిచేయాలని ఆయన కోరారు. విద్యార్థులు కూడా తగిన జాగ్రత్తలతో వాహనాలను నడపాలని ఆయన సూచించారు. జాగ్రత్తగా డ్రైవింగ్‌చేసి అందరూ సురక్షితంగా గమ్యం చేరుకునే లక్ష్యంగా వ్యవహరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సులేనివారు డ్రైవింగ్ చేయరాదని, ముందువెళ్ళే వాహనాలను ఓవర్‌టేక్‌చేయాలన్న యోచనను విరమించుకోవాలని ఆయన కోరారు. రోడ్డపరిస్థితికనుగుణంగా వాహనాలను నడపాలని, మితిమీరిన వేగం అనర్థదాయకమని, ఈ అవగాహనాసదస్సుల ద్వారా మరింతజాగ్రత్తలు పాటించి ఈకార్యక్రమానికి సార్థకతచేకూర్చాలని రాములు కోరారు. ఈకార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూరులో కోలాహలంగా అయ్యప్పస్వాముల గ్రామోత్సవం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో మంగళవారం అయ్యప్పస్వాముల గ్రామోత్సవాన్ని అత్యంత కోలాహలంగా నిర్వహించారు. అయ్యప్పమాలధారణ భక్తులు సోమవారం



పెద్దఎత్తున పడిపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు తరలిరాగా ప్రత్యేకంగా ఆకర్షణీయంగా ఏర్పాటుచేసిన వేదికపై శ్రీఅయ్యప్పస్వామి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అలంకరించి పూలతో , విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించి అయ్యప్పభజనలతో పడిపూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. నిత్యాన్నదానప్రదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి సహకారంతో కుడుముల సుధాకర్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈకార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్వామివార్ల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి భాజాభజంత్రీలు, బాణాసంచామోతలతో పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అయ్యప్పమాలధారణలో ఉన్న మాజీ జెడ్పిటిసి మెంబర్, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, వైసిపి నాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వందలాదిగా అయ్యప్పమాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్స్‌ను పరిశీలించిన కమీషనర్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని వివిధ విద్యాసంస్థల్లో ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్స్ కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్‌కమీషనర్ బి.నాగేశ్వరరావు పరిశీలించారు. ఈనెల27 వతేదీనుండి ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో ఈ టోర్నమెంట్స్‌కు క్రీడాకారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంది. తెల్సిందే. పాఠశాలల స్థాయినుండి నమోదుకాబడిన వారినుండి మండలస్థాయికి ఎంపికలు చేయాల్సిన విషయం, ఈటోర్నమెంట్స్ డిసెంబర్ 2వతేదీవరకు నిర్వహించడం తెల్సిందే. కాగా కమీషనర్ నాగేశ్వరరావు వివిధ పాఠశాలలు, కాలేజిల్లో ఈకార్యక్రమాన్ని పరిశీలించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డి తదితర విభాగాల్లో టోర్నమెంట్స్‌లో పాల్గొనేందుకు ఆసక్తిగలవారు నమోదు చేసుకోవాలని కమీషనర్ సూచించారు. డిసెంబర్ 15వతేదీనుండి టోర్నమెంట్స్ జరుగుతాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ ఆర్ఐ ఖాసిమ్, ఆయా కాలేజిల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్లు, పిడిలు, పియిటిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యబాధిత కుటుంబానికి జనతహెల్పింగ్ ఫౌండేషన్ సాయం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని 18వవార్డు పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ కుటుంబానికి ఇటీవలనే ప్రారంభమైన జనత హెల్పింగ్‌ఫౌండేషన్ ప్రతినిధులు తమవంతు సాయమందించారు. నాగమ్మ అనే మహిళ ఇటీవల పక్షవాతానికి గురై అనారోగ్యంతో బాధపడుతుంది. ఆర్థికవెసులుబాటులేని నాగమ్మ కుటుంబం జీవనం కష్టతరంగా మారింది. నాగమ్మ భర్త ఒక స్కూల్లో పనిచేస్తూ మధ్యాహ్నభోజనంలో మిగిలిన భోజనాన్ని తెచ్చుకొని ఆకలితీర్చుకునే పరిస్థితి కాగా ఇటీవల ఆమె ఇంటినుండి స్కూల్ వద్దకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈపరిస్థితిని గమనించిన జనత హెల్పింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు తమవంతుగా ఆకుటుంబానికి రెండునెలలకు సరిపడా నిత్యావసరసరుకులను సమకూర్చి నాగమ్మ కుటుంబానికి పంపిణీ చేశారు. ఇందుకుగాను ఆర్థికసాయమందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, 18వవార్డు కౌన్సిలర్ గంధళ్ళ వేణు, 16వవార్డు నాయకుడు ముజీబుల్లాలకు ఫౌండేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. తమకుటుంబానికి సాయమందించిన ఫౌండేషన్ ప్రతినిధులకు నాగమ్మ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జనత హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులు షేక్ షరీఫ్, వి.జస్వంత్, వై.సంగీత్, జి.సంతోష్, ఎస్.కె.ముస్సవర్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఆవాజ్ ఆవిర్భావదినోత్సవం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో ఆవాజ్ ఆవిర్భావదినోత్సవ వేడుకలను బుధవారం కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో భాగంగా సామాజికసేవాకార్యక్రమంగా స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు. హస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ ఉషాసుందరి ఆధ్వర్యంలో ఆవాజ్‌కమిటీ నాయకులు పి.యస్దాని, షేక్ అమీర్‌బాషా తదితరులు అన్నివిభాగాల రోగులకు పండ్లు, రొట్టెలను పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండల ఆవాజ్ కమిటీ ప్రతినిధులు, వెంకట్రావుపల్లి కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్‌పట్ల అందరూ జాగ్రత్తలు పాటించాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ పట్ల సమాజంలో అందరూ అవగాహన కలిగి ఉండాలని, తగు జాగ్రత్తలు పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని కావలి సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ జె.బెనోమి కోరారు. బుధవారం ఆత్మకూరులోని ప్రభుత్వ కాలేజిలో ప్రపంచ ఎయిడ్స్‌డే వారోత్సవాల సందర్భంగా అవగాహనా సదస్సు నిర్వహించారు. విద్యార్థినిలకు ఈ సదస్సు నిర్వహించి వారికి ఎయిడ్స్ (హెచ్ఐవి)లక్షణాలు, సోకే విధానాలు, పరిణామాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అందరూ అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తల ద్వారా ఎయిడ్స్‌బారిన పడకుండా చూసుకోవాలని, ఈ అంశాలను విద్యార్థినిలు తమవంతుగా సమాజంలో ఇతరులకు వివరించి అవగాహన కల్పించాలని, తగిన చైతన్యం తేవాలని బెనోమి కోరారు. ఈకార్యక్రమంలో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎం.పద్మజ, బి.మాలిని, షేక్ జమీలా, టి.సునీత, అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక విప్లవకారుడు జ్యోతిరావుపూలే

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మహాత్మాజ్యోతిరావుపూలే ఒక సామాజిక విప్లవకారుడని, పూలే జీవితం చారిత్రాత్మక పరిణామానికి ప్రతీక అని, బానిస భావజాలాన్ని ప్రతిఘటించిన సామాజిక ఉద్యమకారుడని ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సూచనలతో నిర్వహించిన ఈకార్యక్రమంలో తొలుత పూలే చిత్రపటానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకటరమణమ్మ మాట్లాడుతూ పూలే కుటుంబం అనేక ప్రాంతాలకు వలస వెళ్ళారని, పీష్వాలో పూలవ్యాపారం, సాగు చేస్తూ జ్యోతి పేరుతో ఉన్న ఆయన ఇంటిపేరు పూలేగా మారిందని వివరించారు. గుడ్డిదీపాల వద్ద ఆయన చదువు కొనసాగించాడని, మెట్రిక్ పూర్తయ్యాక ఆయన రైట్స్‌ఆఫ్‌మ్యాన్ అనే పుస్తకం చదివి మానవహక్కుల కోసం పోరాటం అలవరుచుకున్నారన్నారు. వెనుకబడిన కులానికి చెందిన పూలే పలు అవమానాలకు గురయ్యారన్నారు. 13ఏటనే సావిత్రిబాయిపూలేను వివాహమాడారని, సమాజంలో అందరికీ విద్య అవసరమని భావించారని, పాఠశాలలు రూపొందించారని, బాలికావిద్యను ప్రోత్సహించేందుకు తన సతీమణి సావిత్రిబాయిపూలేను ఉపాధ్యాయినిగా చేశారని ఆమె పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల ఆత్మగౌరవం కోసం, స్త్రీవిముక్తికోసం, ఆయన ఎంతగానో యత్నించారని, సమాజంలో తీవ్రమార్పుకు ఆయన ఎంతగానో యత్నించారని పేర్కొన్నారు.అందరికీ స్ఫూర్తినింపే సంస్కరణలు చేసి దేశానికే ఆయన స్ఫూర్తిగా ,ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన ఆశయసాధనకు అందరూ తమవంతు యత్నించాలని వెంకటరమణమ్మ కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మొలబంటి రాజశేఖర్,వైసిపి నాయకులు అంద్రా సుబ్బారెడ్డి, కలామ్,పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమం,అభివృద్ధికి చిరునామా వైకాపా ప్రభుత్వం.

### పేదల ఉజ్వల భవిత్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,వైకాపా ప్రభుత్వ లక్ష్యం.

### మొలకలపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సన్నారెడ్డి,సుంకర కృష్ణ యాదవ్.



**చిట్టమూరు మేజర్ న్యూస్**సంక్షేమం,అభివృద్ధికి చిరునామాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా ప్రభుత్వం ప్రజారంజక పాలన కొనసాగిస్తోందని ఆ పార్టీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు.బుధవారం చిట్టమూరు మండలం మొలకలపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన సచివాలయ కన్వీనర్ సుంకర కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్య,వైద్యం,సంక్షేమ పథకాలతో పేదల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదాన నిలిపిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదే అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీల అభ్యున్నతి, సామాజిక సాధికారతే ధ్యేయంగా అన్ని వర్గాలకు న్యాయం చేసి,రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా బడుగులకు అవకాశం కల్పించారన్నారు,పార్టీలకతీతంగా,అర్హతే ప్రామాణికంగా జగనన్న అమ్మ ఒడి,వసతి దీవెన,విద్యా దీవెన,వైఎస్సార్ రైతు భరోసా, సున్నావడ్డీ,ఉచిత పంటల బీమా,ఫించన్ కానుక, చేయూత,ఆసరా,నేతన్న నేస్తం, జగనన్న చేదోడు,కళ్యాణమస్తు, షాదీతోఫా,జగనన్న తోడు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అంతకుముందు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,పార్టీ జెండాను ఆవిష్కరించి,గడప గడపకు వెళ్లి,ప్రతి ఒక్కరిని పలకరిస్తూ,సంక్షేమ పథకాల అమలు,ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు.2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మనోహర్ గౌడ్,నాయకులు, స్థానికులు,అధికారులు పలువురు పాల్గొన్నారు

### గోడకూలి ఆరు గేదెలు, వ్యక్తి మృతి.



**తడ మేజర్ న్యూస్:** భారీ వర్షాలకు మండల పరిధిలోని బీవీ పాలెం లో బుధవారం సాయంత్రం ఉన్నట్టుండి గోడకూలి 6 గేదెలు ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది స్థానికుల సమాచారం మేరకు తమిళనాడు కు చెందిన ఎమ్మెల్యే సత్య కు చెందిన గోడ భారీ వర్షాలకు కూలింది ఆ గోడ ప్రక్కనే బివి పాలెం గ్రామానికి చెందిన రామదాసు (68) గోడ సమీపంలో కట్టిన గేదెలను విడిపించేందుకు వెళ్ళగా ఉన్నట్టుండి గోడ కూలిపోవడంతో గోడ క్రింద చిక్కుకొని రామదాసు తో పాటు ఆరు గేదె లు కూడా మృతి చెందాయి దీంతో తడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో గోడను తొలగించి మృతి చెందిన రామదాసును గేదెలను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు ఈ మేరకు తడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# దళిత శంఖారావాన్ని విజయవంతం చేయండి.





### మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పిలుపు.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం దళితుల పట్ల చూపుతున్న వివక్షత మరియు దళితులను అణిచివేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దళిత శంఖారావం కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ ఒకటవ తేదీన నెల్లూరులో నిర్వహించు దళిత శంఖారావానికి విరివిగా దళితులు పాల్గొని విజయవంతం చేయాలని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. నాయుడుపేట పట్టణంలోని తెలియజేసిన పార్టీ కార్యాలయంలో బుధవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జెన్నీ రమణయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డాక్టర్ సుధాకర్ మొదలుకొని నిన్నటి నెల్లూరు జిల్లా తీపి గూడూరు మండలంలోని చింతోపు గ్రామంలో జరిగిన సంఘటన వరకు దళితులను అణిచివేయడమే లక్ష్యంగా దళితుల హత్యాకాండము కొనసాగిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నెల్లూరులో జరుగుతున్న దళిత శంఖారావాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి బాబు మాట్లాడుతూ గత ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా దళితులే మద్దతు తెలిపారని, కానీ నేడు ఆ దళితులనే వేధించడం ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా దళితుల నిర్వహిస్తున్న దళిత శంఖారావానికి వేలాదిగా దళితులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడైనా దళితుల పట్ల అన్యాయంగా ప్రవర్తించే సంఘటనలు నమోదు అయితే అధికారంలో ఉన్న దళిత నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునే వారని, కానీ నేటి ప్రభుత్వంలో ఐదు మంది మంత్రులు, 27 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు, ఏడు మంది ఎమ్మెల్సీలు ఉన్నప్పటికీ దళితుల పట్ల జరుగుతున్న అరాచకాల పట్ల నోరు మెదపని ఉత్సవ విగ్రహాల్లా ఉన్నారని విమర్శించారు. అందుకే నేడు రాష్ట్రంలోని దళితులు “వైసీపీ ప్రభుత్వ అంతం దళితుల పంతం” అనే నినాదంతో ముందుకు సాగుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తో పాటు రాష్ట్ర టిడిపి కార్యదర్శి జెన్నీ రమణయ్య జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి బాబు, తడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెంచురామయ్య, సూళ్లూరుపేట ఎస్సీ సెల్ అధ్యక్షుడు విజయ్, డివి సత్రం ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోను జకరయ్య, నాయుడుపేట ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోను బాబు, ఓజిలి ఎస్సీ సెల్అధ్యక్షుడు శ్రీనివాసులు మొదలగు దళిత నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వేమ డిగ్రీ కళాశాలలో సివిల్స్,గ్రూపు పరీక్షలపై అవగాహన సదస్సు.





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**నాయుడుపేట శ్రీ వేమ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్లేస్ మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ గిండీస్ ఐఏఎస్ అకాడమీ సహకారంతో సివిల్స్,గ్రూప్స్ , బ్యాంకు,ప్రభుత్వ ఉద్యోగాల సాధనపై అవగాహనా సదస్సు నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అకాడమీ డైరెక్టర్ డాక్టర్ గిండి సురేష్ కుమార్ పాల్గొన్నారు.శ్రీ వేమ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టి మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డాక్టర్ గిండి సురేష్ కుమార్ ప్రభుత్వ ఉద్యోగాలను సాదించెందుకు పలు అంశాలను వివారించారు.సాధారణ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలలో చదువుతూ ప్రభుత్వ హాస్టల్స్ లో సివిల్స్ సాధించిన విద్యార్థుల వివరాలను తెలియచేశారు.ఏ బ్రాంచిలో డిగ్రీ చేసినా,మార్కులతో ప్రమేయం లేకుండా స్పష్టమైన ప్రణాళికతో,మంచి గైడెన్స్, ప్రాక్టీస్ తో 2,3 సంవత్సరాలు చదివితే సివిల్స్ కల సాకారమవుతుందన్నారు.సివిల్స్ లో సీటు రాకపోతే,ఆ ప్రిపరషన్ తో ఎదో ఒక ప్రభుత్వ ఉద్యోగం కచ్చితంగా వస్తుందన్నారు.పట్టుదల,మంచి గైడెన్స్, సరైన ప్రణాళిక, ఆశావహ దృక్పధంతో చదవాలన్నారు.కళాశాల కరస్పాండెంట్ టి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి డాక్టర్, గిండీస్ ఐఏఎస్ అకాడమీ బాగస్వామ్యముతో తమ డిగ్రీ కళాశాలలో డిగ్రీం ఐ.ఏ.ఎస్. కోర్సు ను ప్రవేశ పెడుతున్నట్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిండీస్ డైరెక్టర్ గిండి విజయ్ కుమార్ సిబ్బంది మౌనిక,అంజలి,శ్రీ వేమ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరామ శాస్త్రి విగ్రహ ఆవిష్కరణ-సిటీ ఎమ్మెల్యే అనిల్.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేట రామాలయం వద్ద పూజ్య బ్రహ్మశ్రీ వేమూరు శ్రీరామ శాస్త్రి విగ్రహాన్ని నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ దాదాపు 100 ఏళ్ళ క్రితం ఉస్మాన్ సాహెబ్ పేటలో వెలసియున్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి తన యావదాస్తిని అర్పించి ఏంతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఇటుకపై శ్రీరామ రాసి రామాలయం నిర్మించిన పూజ్య బ్రహ్మశ్రీ వేమూరు శ్రీరామ శాస్త్రి విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కిన్నెర ప్రేమ్ కుమార్, మొగళ్ళపల్లి కామాక్షీదేవి, కర్తం ప్రతాప్ రెడ్డి, మద్దినేని మస్తానమ్మ, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు గణేశం వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సంస్థలు పరిష్కారానికి చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి. ఎస్ఎఫ్ఐ

**కావలి మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదని కాలేజీ ,స్కూల్, హాస్టల్, సమస్యలను ను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 1 చలో కలెక్టరేట్ పిలుపునిస్తున్నామని స్థానిక కసాయి వీధి ఎస్ఎఫ్ఐ కార్యాలయం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి, శ్రీనివాసులు బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెల్లూరు నగరంలో ఉన్న విఆర్ డిగ్రీ కళాశాలను వెంటనే ప్రారంభించాలని మరియు ప్రతి నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాల ,ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్క విద్యార్థికి అమ్మఒడి ఇవ్వాలని విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని.ఇప్పటికే ప్రభుత్వం విద్యాదీవెన పథకంలో నాలుగు దఫాలలో చివరి దఫా గత రెండు సంవత్సరాలు అమలు చేయలదన్నారు. వసతి దీవెన 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి 10 వేలు మాత్రమే ఇస్తున్నారు. దీని వలన రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 1600 కోట్ల రూ. మిగల్చుకుందని అన్నారు. ఇవన్ని చూస్తుంటే కొత్తగా పెట్టిన నిభంధన కూడా పథకాల్లో కోతలు విధించేందుకే అని స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. మరియు పీజీ విద్యార్థులకు ఫీజు




రీయింబర్స్మెంట్ అందించాలనీ కాస్మోటిక్ చార్జీలను ఇవ్వాలని మరియు గత ఆరు నెలల నుండి పెండింలో ఉన్న మెస్ ఛార్జీలు వెంటనే విడుదల చేయాలని పెరిగిన ధరలు అనుకూలంగా మెస్ చార్జీలను పెంచాలని గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు రావాల్సిన ట్రక్కు పెట్టిలు, బెడ్ షీట్లు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, సూర్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి కళాశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



**కావలి మేజర్ న్యూస్:** బుధవారం జలదంకి శ్రీ సాయి విద్యాసంస్థల క్యాంపలోప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన సదస్సు కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా దాని వలన వచ్చు ప్రమాదాలు దాన్ని ఏ విధంగా నివారించాలి. దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంశం మీద వ్యాసరచన పోటీలు శ్రీ సాయి కళాశాల యాజమాన్యం వ్యవస్థాపకులు అయ్యల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ వ్యాసరచన పోటీల్లో మొత్తం ఐదు బహుమతులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ ఐదు బహుమతుల్లో మొదటి బహుమతి 3,116లు రెండవ బహుమతి 2,116లు మూడవ బహుమతి 1,116 లు మరియు రెండు కన్సిలేషన్ ప్రైజులు 516 రూపాయలు గెలుపు పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రైజ్ మనీ ని అందజేశారు. మొదటి ప్రైజు ఐఏఎస్ స్కూలు, రెండవది మున్సిపల్ ఎనిమిదో వార్డు మూడవ ప్రైస్ మున్సిపల్నాలుగో వార్డ్, 5, 6 బహుమతులు జడ్పీ హెచ్ఎస్ జలదంకి మండలం ప్రైస్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలదంకి ఎమ్మార్వో రమణ ,ఎంఈఓ శ్రీధర్, నాగేశ్వరరావు, కొండారెడ్డి, ఆశా నికేతన్ ఇన్చార్జి మిస్సెస్ జనోవా ఈ కార్యక్రమానికి అధ్యక్షత శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ అయ్యల రెడ్డి ముందుండి కార్యక్రమాన్ని నడిపించారు. ఈ కార్యక్రమంఅనంతరం అతిధులు అందరూ కలిసి సందేశాత్మక స్లోగన్ ఇస్తూ మానవహారం నిర్వహించారు. శ్రీ సాయి విద్యా సంస్థల సిబ్బంది అతిథులను దృశ్యాలతో సత్కరించారు.

# చంద్రబాబును చూస్తే వైసీపీకి భయం



**కోట మేజర్ న్యూస్** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని చూస్తే వైసీపీ భయపడుతుందని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలు రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కోట పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో వైసిపి ప్రభుత్వం వ్యతిరేక పాలన గురించి వివరిస్తూ.. రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు పట్ల భరోసా కల్పిస్తూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో టిడిపిని గెలిపించుకోవాలని ప్రజలను చైతన్య పరుస్తున్న క్రమంలో వైసీపీ ప్రభుత్వం భయపడి ఆధారాలు లేని అక్రమ కేసు బనాయించి రాజమండ్రి జైల్లోనిర్బంధించడంజరిగిందన్నారు. నారా చంద్రబాబు నాయుడుకి ఆరోగ్య కారణాలు రీత్యా మధ్యంతర బెయిల్ ను రెగ్యులర్ బెయిల్ గా మారుస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసిన సందర్భంగా చంద్రబాబు నాయుడును ప్రజాక్షేత్రంలో తిరగకుండా ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాదులు కోరడం సిగ్గుచేటు అన్నారు. వైకాపా ప్రజా వ్యతిరేక అవినీతి పాలనతో ప్రజలు విసిగిపోయారని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్ని వర్గాలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వైకాపాను గద్దె దించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా భూస్థాపితం కావడం తప్పదని రాధాకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** జలదంకి మండలం అన్నవరం పంచాయతీ గడ్డంవారిపాలెం గ్రామంలో స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డి బుధవారం నరసారెడ్డి గృహానికి వెళ్లి వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను అనారోగ్యాన్ని కారణాలు అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందండి

**సీతారామపురం మేజర్ న్యూస్** 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కు ను పొందాలని మండల తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో సుబ్బారాయుడు, తెలిపారు. బుధవారం నాడు స్థానిక సీతారామ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించి మెరుగైన సమాజంలో కీలకపాత్ర పోషించాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది చాలా విలువైందని, ఈ ఆయుధం ద్వారానే సమ సమాజ, నవ సమాజా నిర్మాణానికి పునాది రాళ్లుగా మారుతారని తెలిపారు. యువతరం ఓటర్లుగా ఓట్లు నమోదు చేసుకుంటే ఓటు హక్కు యొక్క విలువను ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయగలరని వివరించారు. 18 సంవత్సరాలు నిండిన వారు తమ ఆధార్ కార్డు రెండు ఫోటోలు తీసుకుని ఓటరు నమోదు పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో ఇస్తే వారికి ఓటు హక్కు కల్పిస్తామని తెలిపారు. గ్రామ సచివాలయాలలో సైతం ఓటర్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామని అక్కడ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సెక్టార్ అధికారుల నియామకం

విింజమూరు మేజర్ న్యూస్

ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వం సెక్టార్ అధికారులను నియమించిందని రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు అందులో భాగంగానే బుధవారం వింజమూరులో సంబంధిత సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ ఒకటవ తేదీన కలెక్టర్ కార్యాలయంలో సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు సెక్టార్ అధికారులు వారి కేటాయించిన బూతులలో పర్యవేక్షించాలని తెలిపారు ఓటర్లను అవగాహన పరుస్తూ వారిలో చైతన్యం కలిగించేందుకు కృషి చేయాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చొప్ప రవీంద్రబాబు సెక్టార్ అధికారులు సిబ్బంది ఉన్నారు

## ఆడుదాం ఆంధ్ర కు రిజిస్ట్రేషన్ చేసుకోండి!

## ఎంపీడీఓ నగేష్ కుమారి.

పొదలకూరురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ముందుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పొదలకూరు ఎంపీడీఓ నగేష్ కుమారి అన్నారు. 15 ఏళ్లు దాటిన స్త్రీ, పురుషులు తమకు ప్రావీణ్యం వున్న సంబంధిత క్రీడలకు సంబంధించి గ్రామ వార్డు సచివాలయాలలో లేదా 1902 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ ద్వారా లేదా https:// aadudamandhra. ap.gov.in%/ పోర్టల్ ద్వారా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. క్రీడాకారులు ఆధార్ కార్డ్, రెండు ఫోటోలు, మొబైల్ నంబర్ తో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బాడ్మింటన్ పోటీలలో గెలుపొందిన వారికి ప్రభుత్వం వారు అందించే నియోజకవర్గ స్థాయిలో మొదటి బహుమతి 20 వేలు, రెండో బహుమతి 10 వేలు అలాగే జిల్లాస్థాయిలో మొదటి బహుమతి 1 లక్ష, రెండో బహుమతి 50 వేలు అలాగే రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి 5 లక్షలు, రెండో బహుమతి 3 లక్షలు అందజేస్తారని ఆమె తెలిపారు. డిసెంబరు 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

## నాడు నేడు కింద అంగన్వాడిల అభివృద్ధి

## - శిక్షణ తరగతులు





**గూడూరు, మేజర్ న్యూస్** నాడు-నేడు కింద అంగన్వాడి పాఠశాలలు అభివృద్ధి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బుధవారం పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రణాళికాధికారి రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నాడు-నేడు కింద ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి జరిగిందన్నారు. అంగన్వాడి పాఠశాలలు కూడా నాడు-నేడు పథకంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గూడూరు ప్రాజెక్టు పరిధిలోని చిలకూరు గూడూరు మండలాలకి 81 అంగన్వాడి కేంద్రాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులను మథర్స్ కమిటీల ద్వారా అంగన్వాడి భవనాలు అభివృద్ధి చేయాలో చర్చించారు. ఏడు మందితో కమిటీ వేసుకొని భవనాలకు చేపట్టాల్సిన పనులు తీర్మానం చేయాలని తెలిపారు. ఈ కమిటీలో అంగన్వాడి సూపర్వైజర్ , అంగన్వాడి కార్యకర్త, సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్ , జడ్పీ స్కూల్ హెడ్మాస్టర్, పిల్లల సంబంధించి ముగ్గురు తల్లులను, తీసుకోవడం జరుగుతుందన్నారు. కమిటీ లోని వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా ఈ అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. గూడురు సిడిపిఓ మెహబూబీ, డిస్టిక్ ఐటి రాజేష్, డబ్ల్యూ డిసిడబ్ల్యూ డిప్యూటీ షరీఫ్ , చిల్లకూరు, గూడూరు ఎంఈఓలు, చిల్లకూరు, గూడూరు ఏఇలు హెచ్ఎంలు, అసిస్టెంట్ ఇంజనీర్ , అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేయసే జగనన్న లక్ష్యం -సమస్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి





### -అప్పసముద్రం గడపగడపకు ఆపూర్వ స్పందన

**ఉదయగిరి మేజర్ న్యూస్.**ప్రజాశ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రంలో ముక్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. అన్నీ వర్గాలవారు మెచ్చుకునీలా ప్రజారంజక పాలన సాగిస్తున్నారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సిపి సమన్వయ క ర్త రాజగోపాల్ రె డ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం మండలం లోని అప్పసముద్రం గ్రామంలో మాజీ ఎంపి పీ చేజర్ల, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినగడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయోలేదో ఆరాతీసి సమస్యలు అడిగితెలుసుకుని బుక్ లె ట్ల ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం ప్రజల ఇంటి వద్దకే ప్రజాప్రతినిధులను వెళ్లిసమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారానికి మార్గం సుగమం చేయడానికి మన ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న పరిపాలనగురించి మనం ఏంచెప్పుకున్నా తక్కువే అన్నారు. ఆయన అమలుచేసిన నవ రత్నాలు. దేశం లో ఏముఖ్యమంత్రి అమలుచేయలేదన్నారు. జగన న్న సురక్ష ఆరోగ్య సురక్ష పొందడం, ఉచితవైద్యసేవలు పొందడం సంతోషకరమన్నారు. చిన్న పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏదో విదంగా లబ్ది చేకూర్చ డం లక్ష్యమన్నారు . గడపగడపలో ప్రతి కుటుంబంలో సభ్యులు చిరునవ్వుతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆర్హత ప్రామాణికంగా అర్హత వున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న ఉద్దేశం అన్నారు . ప్రజలు సీఎంగా జగనన్నను ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ముందుగా ఆయని దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి. విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గానుగ పెంట ఓబుల్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్ ఎంపీటీసీ సభ్యులు షేక్ సుభాన్ సర్పంచ్ గౌస్ మొహిదీన్ మాజీ సర్పంచులు వాకా సుబ్బారెడ్డి మూలే సుబ్బారెడ్డి హక్కుల రెడ్డి మాజీ మండల ఉపాధ్యక్షులు బాలు బోయిన శ్రీనివాసులు నాయకులు రాఘవరెడ్డి చేజర్ల సుధాకర్ వెంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వర్షాన్ని సైతం లెక్కచేయని వైసీపీ నాయకులు

### మాంబట్టు సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి మరలా

### జగనే ఎందుకు సీఎం కావాలంటే కార్యక్రమం

**తడ మేజర్ న్యూస్:**అల్పపీడన ప్రభావంతో తడ మండలంలో భారీ వర్షం పడుతున్న లెక్క చేయక వైసీపీ నాయకులు మాంబట్టు సచివాలయ పరిధిలో బుధవారం జగనే మరలా ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు తడ మండల వైసీపీ కన్వీనర్ కే. ఆర్ముగం ఆధ్వర్యంలో మాంబట్టు సచివాలయ పరిధిలో జగనే మరల సీఎం కావాలనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రదాత పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలని దృఢ సంకల్పంతో నాలుగున్నర ఏళ్ల పాటు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలుపరచిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు నిరంతరం అమలు కావాలంటే మరల జగన్ని సీఎంగా ఎన్నుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని




అన్నారు . ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో ఆర్ముగం చేతుల మీదుగా వైసిపి జెండాను ఆవిష్కరించారు అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాల వివరాలను తెలిపే బోర్డును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమోస్ బాబు వైసిపి నాయకులు కే మురుగన్ కే నందా రెడ్డి వైవి భాస్కర్ డి వెంకటరమణ దేవా తదితరులు పాల్గొన్నారు

### మరోసారి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని

### గెలిపించండి- గొల్లపల్లి



**(ఇందుకూరుపేట మండలం సూర్య మేజర్ న్యూస్)** ఇందుకూరుపేట మండలంలో ముదివర్తిపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ కి జగన్ ఏ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా %ూూ్రాణూా% చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ , మండల ఎంపీపీ గందల్లా శంకరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత ఆయన చెప్పిన ప్రతి హామీని నెరవేర్చారు అని అన్నారు. ప్రతి పథకం లబ్ధిదారులు కి నేరుగా చేరుతుందని, జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టు కులం చూడం మతం చూడడం పార్టీలు చూడం అని చెప్పినట్టుగా నిస్వార్ధంగా ప్రతి పథకం లబ్ధిదారులకు అందుతుందని చెప్పారు. అలాగే ఇందుకూరుపేట మండల అభివృద్ధికి ఎంతగానో కృషిచేసిన కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిని ,మనం అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరించి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచి శ్రీనివాసులు, సునీల్ రెడ్డి, మధు రెడ్డి, మనోహర్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## నూతన వాలంటీర్ కు నియామక పత్రం



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకే చేరవేసే విధంగా ప్రతి గ్రామం నందు 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా ఖాళీ ఐనా వాలంటీర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గతంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిఓ విడుదల చేసిందని వారు తెలిపారు.ఈ మేరకు మండలంలోని పునబాక గ్రామ సచివాలయం నందు ఖాళీ ఐన వాలంటీర్ పోస్టుకి అదే గ్రామానికి చెందిన కన్నలి రవిచంద్ర ని నియమిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా నియామక పత్రాలను మండల పరిషత్ అభివృద్ధి కార్యలయం నందు వారికీ అందించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ బాబు,ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్ స్వామి,సచివాలయం కన్వినర్ అట్ల కృష్ణయ్య, గృహసారాదులు నీలమ్మ పాల్గొన్నారు.

## సెక్టార్ అధికారుల నియామకం

**వింజమూరు మేజర్ న్యూస్** ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వం సెక్టార్ అధికారులను నియమించిందని రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు అందులో భాగంగానే బుధవారం వింజమూరులో సంబంధిత సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ ఒకటవ తేదీన కలెక్టర్ కార్యాలయంలో సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు సెక్టార్ అధికారులు వారి కేటాయించిన బూతులలో పర్యవేక్షించాలని తెలిపారు ఓటర్లను అవగాహన పరుస్తూ వారిలో చైతన్యం కలిగించేందుకు కృషి చేయాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చొప్ప రవీంద్రబాబు సెక్టార్ అధికారులు సిబ్బంది ఉన్నారు

### డయాలసిస్ కేంద్రం మంజూరుపై హర్షం



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి చొరవతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేయడంపై జడ్పీ కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ బుధవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. డయాలసిస్ కేంద్రం నిర్వహణకు టెండర్లు పిలిచినట్లు కలెక్టర్ హరినారాయణన్, డీసీహెచ్ఎస్ రమేష్ నాద్ పేర్కొన్నారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో ఈ ప్రాంత రోగులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు

### వ్యాన్ ఢీకొన్న రైతుకు

### రెండు కాళ్లు దెబ్బతిన్న సంఘటన



**(ఇందుకూరుపేట మండలం సూర్యా మేజర్ న్యూస్ )**ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో ఈ రోజు ఉదయాన్నే రైతు తన మూడు ఎకరాల పొలంలో మోటర్ వేసుకొని పక్కనే ఉన్న తూము పై కూర్చుని ఉండగా అతివేగంతో మినరల్ వాటర్ సప్లై చేసే వ్యాన్ తూము తో సహా ఆ రైతును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ రైతుకు తీవ్ర గాయాలు కాగా, రైతు రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతినగా తూము మొత్తం నేలమట్టం అయింది. గంగపట్నం హరిజనవాడకు చెందిన మల్లీ అనే రైతుకి తీవ్ర గాయాలుగా వెంటనే క్షతగాత్రుడిని నెల్లూరులోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వీరేంద్రబాబు జరిగిన ఘటనని విచారిస్తున్నారు. హాస్పిటల్లో సంబంధిత పోలీసులు ఎమ్మెల్సీ కింద ఫిర్యాదు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు.

### న్యాయ విజ్ఞాన సదస్సులో ఈనాడు

### కాలనీవాసుల మొర

**(ఇందుకూరుపేట మండలం సూర్య మేజర్ న్యూస్)**నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం శ్రీనివాసపురం గ్రామంలోని న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో లోక్ అదాలత్ జడ్జి వాణి పాల్గొని స్థానిక గిరిజనులకు న్యాయపరమైన సూచనలు చేశారు. అలాగే అక్కడి స్థానికుల న్యాయపరమైన సమస్యలకు తగిన సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా బాల్య వివాహాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. స్థానిక సిపిఎం నేత వెన్ను వేణు ఈనాడు కాలనీలోని పలు సమస్యలపై లోకదాలత్ జడ్జి వానికి విన్నవించుకున్నారు. అందులో ముఖ్యంగా ఈనాడు కాలనీలో రోడ్లు మరియు కరెంటు పలు సమస్యలపై అక్కడ గిరిజనులకు న్యాయం జరిగేలా చూడమని ఆమెను కోరారు. వెంటనే స్పందించిన జడ్జి వాణి పక్కనే ఉన్న ఎమ్మార్వో కు ఈ సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇందుకూరుపేట మండలం తాసిల్దార్ సుబ్బయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాయుడుపేట రైల్వే స్టేషన్ ఆధునీకరణకై కృషి చేయండి.

**-పొట్లపూడి రాజేష్.**

**-తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తికి ప్రజల పక్షాన విన్నపం.**

**-ముఖ్యంగా ఐదు రైళ్ళ నాయుడుపేట రైల్వే స్టేషన్‌లో ఆగే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి**





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా నాయుడుపేట రైల్వేస్టేషన్ ను అన్ని విధాల అభివృద్ధికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సహకరించాలని సంజీవన్న యువసేన అధ్యక్షుడు పోట్లపూడి రాజేష్ కోరారు .బుధవారం మేజర్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ నాయుడుపేట రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు మరియు రైల్వే స్టేషన్ లో ఉన్న అసౌకర్యాలను తమరు పరిశీలించి తిరుపతి రైల్వే స్టేషన్ ను ఏ విధంగా ఆధునికరణ చేపట్టారో అదేవిధంగా నాయుడుపేట రైల్వేస్టేషన్ ను ఆధునీకరణకై కృషి చేయాలని ప్రజల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు .అన్ని రంగాల్లో అభివృద్ధి పదాన పయనిస్తున్న నాయుడుపేటలో రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి,వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. భారతదేశంలోనే ప్రఖ్యాతి కాంచిన ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు. ఐటి రంగాలలో ప్రసిద్ధి చెందిన బెంగళూరు లాంటి మహానగరాలకు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో నాయుడుపేట మండల ప్రాంతంలోని మేనకూరు సెజ్ లోని అనేక పరిశ్రమలకు అనేక రాష్ట్రాల నుంచి వచ్చేటువంటి ఉద్యోగులకు. కార్మికులకు. అలాగే తమిళనాడు రాజధాని చెన్నై, నెల్లూరు తో పాటు పలు పట్టణాలకు కూడలి ప్రాంతంగా, పారిశ్రామిక నగరంగా అభివృద్ధి చెందుతున్న నాయుడుపేటను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.నాయుడుపేట పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాటైన ప్రత్యేక ఆర్థిక మండలంలో పనిచేస్తున్న వందలాది కార్మికులు తిరుపతి,గూడూరు కేంద్రంగా రాకపోకలు సాగిస్తుండడం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి నాయుడుపేట మీదుగా వెళుతున్న రైళ్లను ఇక్కడ ఆగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

1. నవజీవన్ ఎక్స్ప్రెస్
2. హైదరాబాద్ ఎక్స్ప్రెస్ హైదరాబాదు నుంచి చెన్నైకి వెళ్లే మార్గంలో నాయుడుపేటలో ఆగుటలేదు.
3. డెహ్రాడూన్ ఎక్స్ప్రెస్ ఈ ట్రైన్ గతంలో రెండు వైపులా నాయుడుపేటలో స్టాపింగ్ ఉండేది ఇప్పుడు లేదు.
4. బిట్రగుంట చెన్నై ట్రైన్ ను పునః ప్రారంభించాలి.
5. అదనంగా ఒక మెమో ట్రైన్ ను చెన్నై నెల్లూరు మధ్యలో నడపాలి.
6. చెన్నై సూళ్లూరుపేట మధ్యలో నడుస్తున్న మెమోరైళ్లను నాయుడుపేట వరకు పొడిగించాలి

కేంద్ర ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వ శాఖతో ఎంపీ గురుమూర్తి చర్చించి,అవకాశం కల్పించాలని వేడుకున్నారు. నాయుడుపేట పరిసర ప్రాంత ప్రజల ఆకాంక్షను అంకితభావంతో,సమర్థవంతంగా పనిచేయగల ఎంపీ గురుమూర్తికి సాధ్యమవుతుందన్న ఆయనకు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారన్నారు. నాయుడుపేట పట్టణ ప్రజల ఆకాంక్షను మన్నించి వెంటనే చర్యలు తీసుకోవాలని రాజేష్ కోరారు.

# గబ్బిలాలు జోరు అధికారులు పట్టించుకోరు

### ఇది వజ్జ వారిపాలెం ప్రభుత్వ ఆసుపత్రి తీరు

**ఓజిలి సూర్య మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా ఓజిలి మండలం వజ్జ వారి పాలెం గ్రామంలో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన 30 పడకల ఆసుపత్రి గబ్బిలాలకు నిలయంగా మారింది. అప్పటి రెవిన్యూ మినిస్టర్ నల్లపరెడ్డి శ్రీనివాస రెడ్డి చేతులు మీదుగా శంకుస్థాపన ప్రారంభం చేసుకున్న వజ్జ వారి పాలెం 30 పడకల ఆసుపత్రి ఈ పరిసర ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలను అందించి ఘనమైన చరిత్రను సొంతం చేసుకుంది. అప్పట్లో ఈ ప్రాంతంలో వైద్య సేవలు గగనంగా ఉండడంతో పాటు దూర ప్రాంతాలలో అనగా గూడూరు నెల్లూరు ప్రాంతాలకు ప్రజలు వైద్య సేవలకు వెళ్ళవలసిన పరిస్థితిలు ఉండేవి. వీటిని దృష్టిలో పెట్టుకొని అప్పటి ప్రజా నాయకుడు 1983 సంవత్సరంలో ఈ ప్రాంతంలో ముప్పై పడకల ఆసుపత్రి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. విశాలమైన స్థలాన్ని కేటాయించి అప్పట్లోనే భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టి భవనాలను నిర్మించారు. 30 పడకల ఆసుపత్రికి తగ్గట్టుగానే ఇక్కడ వైద్యులను సిబ్బందిని నియమించారు. ఎక్స్ రే రక్త పరీక్ష కేంద్రాలు వంటివి అప్పట్లోనే ఇక్కడ ఏర్పాటు చేయడం ఈ ప్రాంతంలో వైద్య సేవల కోసం ప్రజలు క్యూ కట్టేవారు. ఈ ఘనమైన చరిత్ర ఉన్న ఆస్పత్రి కాలక్రమంలో శిథిలావస్థకు చేరింది. పాలకుల నిర్లక్ష్యంతో ఈ హాస్పటల్ శిథిలావస్థకు చేరింది. పట్టించుకునేవారు లేకపోవడంతో ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు సిబ్బంది విధులకు డుమ్మా కొట్టడంతో పేరు ప్రఖ్యాతలు పతనమయ్యాయి. ఈ క్రమంలోనే ఆసుపత్రి స్థాయిని కుదించడంతో ఆస్పత్రి అభివృద్ధి ని పట్టించుకునే వారు కరువయ్యారు. కాంగ్రెస్ టిడిపి హయాంలో ఆసుపత్రి అభివృద్ధి కోసం పరుమార్లు నిధులు కేటాయించిన అవి తూతు మంత్రంగానే పైపై మెరుగులు దిద్ది కాంట్రాక్టర్లు చేతి వాటం చూపించారు. ఈ క్రమంలోనే హాస్పటల్లో లక్షలాది రూపాయలు చేసే పరికరాలు తుప్పు పట్టి ఎందుకు పనికిరాని వాటివిగా మిగిలిపోయాయి. వైద్యులు ఉండే గది వర్షానికి వెలుస్తుండంతో ఈ గదిలో తేమ ఎక్కువగా ఉండి చలి చలిగా ఉంది. వైద్యులు ఉపయోగించే బాత్రూం అపరిశుభ్రంగా ఉండడంతో పాటు అక్కడ గబ్బిలాలు చేరి వింత శబ్దాలు చేయడంతో బూత్ బంగ్లాను తలపిస్తున్నాయి. సిబ్బంది ఉండే గది కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొనీ ఉన్నాయి. రోగులు వేచి ఉండే గది పెచ్చులు ఉడి పడుతుండంతో ఏ క్షణాన ఏం జరుగుతుందో అనే







ఆందోళనలో ఇక్కడికి వచ్చే రోగులు సిబ్బంది బిక్కుబిక్కుమంటున్నారు. తెలుగుదేశం హయాంలో పాత హాస్పటల్ స్థానంలో కొత్త హాస్పిటల్ నియమించాలని నిధులు మంజూరు చేసినప్పటికీ, కాంట్రాక్టర్ లు భవనాలను కట్టేందుకు ముందుకు రాలేదు. దీంతో ఈ నిధులు ఉన్నాయో మునిగిపోయాయో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యంగా విద్య వైద్యానికి పెద్ద పేట వేసినప్పటికీ వజ్జ వారిపాలెం హాస్పటల్ అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించ కపోవడం శోచనీయం. ఇప్పటికైనా పాలకులు స్పందించి వజ్జ వారి పాలెం ప్రభుత్వ ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా చొరవ చూపాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో క్లిష్టమైన శస్త్ర చికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. నెల్లూరుకు చెందిన శారద అనే మహిళ శ్వాస సంభంద సమస్యతో బాధపడుతుండేది. పడుకుంటే ఆయాసం వస్తుండటంతో కూర్చొనే నిద్రపోయేది. దానికి తోడు ఆమె అధిక బరువుతో బాధపడుతుంది. హైపర్ థైరాయిడిజమ్, స్లీప్ అప్నియ సమస్యలతో కూడా ఆమె బాధపడుతుంది. వివిధ నగరాల్లోని పలు హాస్పిటల్స్ కు వెళ్లినా సమస్య పరిష్కారం కాకపోవడంతో మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ను సంప్రదించారు. సర్జికల్ ఆంకాలజిస్టులు డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ అవినాష్ లు ఆమెకు పరీక్షలు నిర్వహించగా ఛాతి లోపల 10 సెంటీమీటర్ల వ్యాసార్ధంతో కూడిన గడ్డ ఉన్నట్లు గుర్తించారు. ఆ గడ్డ శ్వాస నాళాన్ని అదిమిపెట్టడం వల్లే శ్వాస అందడంతో ఇబ్బంది పడుతున్నట్లు నిర్ధారించారు. వైద్యులు డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ అవినాష్, అనస్తీషియా వైద్య నిపుణులు డాక్టర్ రంగనాథ్ లు... ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ రంగనాథ్ వారి బృందం సహకారంతో ఆమె శస్త్ర చికిత్స ను నిర్వహించారు. విజయవంతంగా ఛాతి లోపల ఉన్న గడ్డను తొలగించారు. ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.

# రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిసిన టిడిపి నాయకులు

**- పాల్గొన్న సీనియర్ నేత వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి**



**నెల్లూరు, మేజర్ న్యూస్** రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అమరావతిలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ లో దొంగ ఓట్లు నమోదు అయ్యాయని, దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు పది జిల్లాల కలెక్టర్లు వైకాపా ఏజెంట్లుగా పని చేస్తున్నారని ఆరోపించారు. వారిలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కూడా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సమగ్ర విచారణ జరిపి బోగస్ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నక్క ఆనంద్ బాబు, వర్ల రామయ్య, పయ్యావుల కేశవ్, బోండా ఉమా, రామ్మోహన్, అశోక్ బాబు, పులవర్తి నాని, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.